


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 28 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 20





# ఉత్కంఠ...

**బీసీ రిజర్వేషన్ల జీవో పిటిషన్ పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**తదుపరి విచారణ అక్టోబర్ 8కి వాయిదా**

**స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు చేసిన అధికారులు**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్: బీసీ రిజర్వేషన్ల జీవో పిటిషన్ పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేయడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్థానిక సమరంపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం జివో అధికారికంగా విడుదల చేసింది. ఈ నిర్ణయంపై బీసీ వర్గాలు అనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలు చేసిన పిటిషన్ పై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో స్థానిక సమరం ఆగేనా....ముందుకు వెళ్లేనా అనే చర్చ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు పై మిగతా 2లో..



7 లో

# భువనేశ్వరి మాత గా శ్రీ భద్రకాళి అమ్మవారు

## అంగన్వాడి ఆశా వర్కర్ల

# సమస్యల పరిష్కారానికి కృషి

- విడతల వారీగా సంక్షేమ ఫలాల అందజేత
- బతుకమ్మ అంటేనే మహిళల పండుగ
- పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు
- రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది
- వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి

రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క



ములుగు, సూర్యా ప్రతినిధి సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్): రాష్ట్రంలోని అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను విడతలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతిరాజ్, మిగతా 2లో..

### లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు పార్టీ సభ్యులకు రివార్డు అందజేసిన ఎస్పి



3లో..



బైక్ తో సహ వరదలో కొట్టుకుపోయిన యువకుడు

2 లో

### రామప్పను సందర్శించిన సిరియా దేశస్తులు



సూర్య



# స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ల ఖరారు

**గీసుగొండ ఎంపీపీ,జడ్పీటీసీ కి ఎస్సీ జనరల్**

**టికెట్ కోసం గాడ్ ఫాదర్ల వద్దకు పరుగులు తీస్తున్న నాయకులు**

**కొందరు ఆశావాహులకు ఎదురుదెబ్బ**

గీసుగొండ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): ఇప్పుడు అప్పుడు అంటూ ఊరించిన స్థానిక ఎన్నికల రిజర్వేషన్ ఎట్టకేలకు ప్రకటించారు. రిజర్వేషన్ వివరాలు వెల్లడి కావడంతో పలు పార్టీ నాయకులు గాడ్ ఫాదర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు.పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్నామని ,తమకు టికెట్ ఇచ్చి,అండగా నిలవాలని కోరుతున్నట్లు వినికిడి.పార్టీ తరుపున టికెట్ రాకుంటే ఇండిపెండెంట్ గా బరిలో నిలిచేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది.కాగా ఎంపీపీ,జడ్పీటీసీ లో ఏదో ఒకటి బీసీ వర్గానికి ఇస్తే బాగుండు అనే చర్చ జరుగుతుంది.కాగా గీసుగొండ మండలంలో జడ్పీటీసీ ,ఎంపీపీ కి ఎస్సీ రిజర్వేషన్ లో రాజకీయ హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాగా మండలంలో వర్గ పోరు తీవ్ర స్థాయిలో ఉండటంతో రాజకీయం వేడక్కనుంది.శనివారం ప్రకటించిన స్థానిక రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి..ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు ఎస్.సి జనరల్ రిజర్వేషన్ కేటాయించారు.21సర్పంచ్, 9ఎంపీటీసీ రిజర్వేషన్ వివరాలు ప్రకటించారు. గీసుగొండ మండలంలో 21 సర్పంచ్ స్థానాలు ఉండగా రిజర్వేషన్ ల ప్రకారం ఇలా ఉన్నాయి.గీసుగొండ(బీసీ మహిళా),రాంపూరం (బీసీ మహిళ), మనుగొండ(బీసీ జనరల్),చంద్రయ్య పల్లి(బీసీ జనరల్), ఎలుకుర్తి(ఎస్సీ మహిళ),గంగదేవి పల్లి(జనరల్ మహిళ)అనంతరం(ఎస్సీ జనరల్), మచ్చాపూర్(జనరల్మహిళ ),కొమ్మాల(బీసీజనరల్) ,నందనయక్తండా ( జనరల్), హర్జ్య తండా ( ఎస్టి జనరల్),దస్రుతండా(ఎస్టీ మహిళ) విశ్వనాథపురం(ఎస్టి జనరల్),కొనయామకుల (జనరల్ ),వంచనగిరి(ఎస్సీ మహిళ),ఊకల్(బీసీ జనరల్),మరియపురం(బీసీ మహిళ), బొడ్డుచింతలపల్లి (బీసీమహిళ),శాయంపేట( ఎస్సీ జనరల్),ఆరేపల్లి(జనరల్ ),సూర్య తండా(ఎస్టి జనరల్)

**ఎంపీటీసీ స్థానాలు రిజర్వేషన్ల ప్రకారం ఇలా ఉన్నాయి..**

మచ్చాపూర్ (జనరల్)విశ్వనాధపురం (జనరల్ మహిళ)వంచనగిరి (బీసీ జనరల్) శాయంపేట (బీసీ మహిళ)ఊకల్ (బీసీ మహిళ) గీసుకొండ (జనరల్)ఏలుకుర్తి (ఎస్సీ మహిళ) మనుగొండ (ఎస్సీ జనరల్)కొమ్మాల (ఎస్టీ మహిళ)

## రామప్పను సందర్శించిన సిరియా దేశస్తులు



వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని పాలంపేట లో గల ప్రపంచ ప్రఖ్యాతి పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం సిరియా దేశానికి చెందిన రావత్, అమీన్ లు సందర్శించగా వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చరిత్ర, శిల్పకళా వైభవం గురించి సౌత్ ఇండియన్ గైడ్ రాజేంద్ర, స్టేట్ గైడ్ మధు,రామప్ప టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వారికి వివరించారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించి తిరుగు ప్రయాణం అయ్యారు.



# ఉత్కంఠ....

**స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు చేసిన అధికారులు...**

మొదటి పేజీ తరువాయి..

చట్ట ప్రకారమే ప్రభుత్వం ముందుకెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్ లో ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదని , అవసరమైతే స్థానిక ఎన్నికలు వాయిదా వేసుకోండని వ్యాఖ్యానించడం తో పోటీ కి సిద్ధమవుతున్న ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శుక్రవారం జివో జారీ చేసింది. ఈ నేపథ్యంలో శనివారం అధికారులు కలెక్టరేట్ లో ఎంపిపి, జడ్పిటీసీ స్థానాలను ఖరారు చేసి రిజర్వేషన్ స్థానాలు ప్రక టించి మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా తీసి ప్రకటించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ వారిగా సర్పంచ్, ఎంపిటిసి, వార్డులకు రిజర్వేషన్ల ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు ఖరారు చేశారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల అధికారులకు శిక్షణ కూడా ఇచ్చారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయనే నేపథ్యంలో హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో ఉత్కంఠ నెలకొంది.

# అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి



మొదటి పేజీ తరువాయి..

గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి మంత్రి యూనిఫామ్ పంపిణీ చేశారు. అంతకు ముందు గిరిజన భవన్ లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది తమ స్వంత పిల్లలు లాగానే చూసుకోవాలని, ఏకరూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తు న్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేలకు పైగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు. అనంతరం డిఎల్ ఆర్ గార్డెన్ లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మలతో మహిళలతో కలసి మంత్రి బతుకమ్మ ఆడినారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ తుల రవి, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేనీ, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు పార్టీ సభ్యులకు రివార్డు అందజేసిన ఎస్పీ

### మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని పిలుపు

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్): కాలం చెల్లిని సిద్ధాంతాలతో మావోయిస్టు ఏమీ సాధించలేరని జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మావోయిస్టు సభ్యులకు శనివారం పిలుపునిచ్చారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకిచెందిన ముగ్గురు సభ్యులు ములుగు జిల్లా ఎస్పి డా. శబరీష్.పి ఎదుట లొంగిపోయారు. ఈ విధంగా లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టు సభ్యులకి తెలంగాణ సరెండర్ పాలసీలో భాగంగా తక్షణ సహాయంగా ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరికీ 25 వేల రూపాయల చొప్పున వారి నగదు రివార్డును ములుగు జిల్లా ఎస్.పి. వారికి అందజేశారు. అదేవిదంగా వారి పై మిగిలిన రివార్డు మొత్తా ప్రభుత్వం నుండి మంజూరు కాగా వారి వారి క్యాడర్ ఆదారంగా మడవి మంగ్లీ అలియాస్ మాసే ఏసిఎంకి 3,75,000 రూపాయలు, పార్టీ సభ్యులైన మడకం కమలేష్, మడకం భీమే లకి ఒక్కొక్కరికి 75,000 రూపాయలను చెక్ రూపంలో శనివారం జిల్లా ఎస్పి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత దేశంలోనే అత్యుత్తమ





సరెండర్ పాలసీని అమలు చేస్తుందని, లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు డిడీ, వైద్య చికిత్స, పునరావాస సహాయం అందజేయబడుతుందని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు సమాజంలో తిరిగి స్థిరపడేందుకు అన్ని విధాల మద్దతు ప్రభుత్వం అందిస్తుందని, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతుల్లో, మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు, అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయటకు వచ్చి, జీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడంతో పాటు సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్ని ములుగు పోలీస్ కల్పిస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్.పి (ఇన్చార్జి ఓఎస్డి) రవీందర్, ఆర్ఐ తిరుపతి పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆత్మకూరు, దామెర, నడికూడ, పరకాల టౌన్, మండలాలకు చెందిన 111మంది అర్హులైన లబ్ధిదారులకు 1కోటి11 లక్షల12 వేల 826 రూపాయల కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా 2121 మందికి 21కోట్ల 23 లక్షల 46 వేల 36 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, అలాగే సీఎంఆర్ఎఫ్ ద్వారా 2112 మందికి 6 కోట్ల 89 లక్షల 20వేల రూపాయలను పంపిణీ చేశామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.



గత ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.







## కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ, జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, హార్టికల్చర్ అధికారి మరియన్న, జిల్లా అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంఘం నాయకులు, వి.వెంకన్న, సిహెచ్, వెంకటేశ్వర్లు,రమేష్,అశోక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### పూర్తి చేసిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పరిశీలన



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: వడ్డేపల్లి బండ్ పై వాకింగ్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్మార్ట్ సిటీ పనుల పరిశీలనలో భాగం గా వడ్డేపల్లి భద్రకాళి బండ్ లపై కొనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులతో పాటు వరంగల్ పరిధి పోతన నగర్ స్మశాన వాటికలో క్షేత్ర స్థాయిలో సందర్శించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసు కొని సమర్థ వంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే పూర్తి చేసిన స్మార్ట్ సిటీ పనుల పరిశీలన తో పాటు మరికొన్ని మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. వడ్డేపల్లి బండ్ పైన పార్కింగ్ టైల్స్ ఏర్పాటు తో పాటు గ్రావెల్ ఫిల్లింగ్ ను చేపట్టాలని కమిషనర్ అధికారులకు సూచించారు. పోతన నగర్ శ్మశాన వాటికలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ,ఈ ఈ రవికుమార్ ,స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్, ఓలేటి తదితరులు పాల్గొన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

**హనుమకొండ కలెక్టరేట్ లో ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్ ఖరారు**

**రిజర్వేషన్ స్థానాలు ప్రకటించి, మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా తీసిన కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: స్థాని క సం స్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఖరా రు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లాలోని 12 ఎంపిపి, 12 జడ్పిటిసి స్థానాలు ఉండగా ఇందులో మహిళా స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లను డ్రా తీశారు. ముందుగా ఎంపీపీ స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లను డ్రా తీయగా అనంతరం జడ్పీటీసీ స్థానాలకు డ్రా తీశారు. రిజర్వేషన్ల ప్రకటన, మహిళా రిజర్వేషన్ స్థానాలకు డ్రా ప్రక్రియ మొత్తంను వీడియోగ్రఫీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రవి, డీఆర్డీవో మేన శ్రీను, డీటీవో శ్రీనివాస్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కొలను సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిశాంత్, రజినీకాంత్, శ్యామ్ సుందర్, కొట్టె ఏసోబు, ప్రవీణ్ కుమార్, నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

### జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల రిజర్వేషన్లు ఖరారు



వరంగల్, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారంఅదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు నిర్వహించా రు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ. ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టారు. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గెజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ తొలి పోరాట యోధుడు

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఉద్యమం కొరకు మంత్రి పదవిని సైతం వదిలేసి తొలి పోరాటయోధుడిగా గుర్తింపు పొందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలోమ్ తో కలిసి ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవం పురస్కరించుకొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో





పాల్గొనటమే కాకుండా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్య మంలో పాల్గొన్న మహనీయులని కీర్తించారు.కులవృత్తులను ప్రోత్సహించారని వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేందుకు కృషి చేస్తామ న్నారు. తెలంగాణ గ్రాండ్ ఫాదర్ గా పిలవబడే కొండా లక్ష్మణ్ బాపూజీ లక్షణాలను నేటి యువతరం పుణికి పుచ్చుకోవాలని, వారి ఆశయ సాధనలో నడవాలన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, పోపా జిల్లా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఏలే జనార్ధన్, కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మదాసు ఎల్లయ్య, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, ఇతర కుల సంఘం నాయకులు జిల్లా అధికారులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు

భూపాలపల్లి,సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 24న జిల్లా కేంద్రం లోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే.కాగాశనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నూతన కమిటీ నాయకులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన జిల్లా కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ ను కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ శ్రీనివాస్ నూతన జిల్లా కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రటరీలు సుంకరి శ్రీధర్, తూటీచర్ల దుర్గయ్య, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బండి కమలాకర్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టరేట్ లో ఘనంగా జరిగిన బతుకమ్మ సంబరాలు

**అధికారులతో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేడుకలో వివిధ శాఖల మహిళా అధికారులు సిబ్బంది తో కలిసి ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, కూర్చి గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. అదనపు పీడీ లు చంద్రశేఖర్, నూరుద్దీన్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి,మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.



# కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్






మలుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్): కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, తదితరులతో జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, టిజిఓ, టిఎన్జిఓ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 7గంటల వరకు అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

### బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాపూజీ కృషి

### భూపాలపల్లి లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

### విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి సెప్టెంబర్27, మేజర్ న్యూస్: నిబద్ధత కలిగిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం కృషి చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఈరోజు శనివారం భూపాలపల్లి మంజూరునగర్ లోని పాత కలెక్టరేట్ కూడలిలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ తొలితరం ఉద్యమనాయకుడిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయవేత్తగా ఎంతో పేరు తెచ్చుకున్న బాపూజీ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. బహుజన నేతగా పద్మశాలీలను సంఘటితం చేసేందుకు



ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం నాడు మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్, కో కన్వీనర్లు అడ్డగట్ల శ్రీధర్, గూట్ల తిరుపతి, ఇప్పకాయల నరసయ్య, సీనియర్ జర్నలిస్టులు మెండు రవీందర్ , అంకం నరసయ్య ,పద్మశాలి సంఘం నాయకులు భాగవతం బిక్షపతి, గోనె భాస్కర్, భీమనాదుల సత్యనారాయణ, కుసుమ కృష్ణమోహన్, షేర్ కుమార్, కుసుమ సుధాకర్, బాసాని వెంకటేశ్వర్లు, చిప్ప సాయిరాం, కొలిపాక ప్రసాద్, కేతన్ అనిల్ కుమార్, పేరాల వెంకటేశం, వంగ కుమారస్వామి, బొద్దుల శంకర్, వావిలాల రమేష్, గాదె రమేష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ బాసాని చంద్రప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల శంకర్, రాష్ట్రీ కార్యాలయం ఇన్చార్జ్ వడిచెర్ల మారుతి, మీడియా ఇంచార్జ్ మామిడాల సంపత్, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరు రవీందర్, నాయకులు ముల్కల సురేష్, రేణిగుంట్ల మహేష్ హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కలెక్టరేట్ లో..........భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కలెక్టర్ తో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పద్మశాలి కుల సంఘ పెద్దలు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.





# ఏ నోట విన్నా... రిజర్వేషన్ల మాటే

### స్థానిక సంస్థల పోరుకు రిజర్వేషన్ల ఖరారు

### వార్డు సభ్యుడు నుండి జెడ్పి చైర్ పర్సన్ వరకు తేలిన రిజర్వేషన్లు

### కొత్త రిజర్వేషన్లతో భంగపడ్డ ఆశావాహులు... గ్రామాల్లో వేడెక్కిన రాజకీయాలు




ఇనుగుర్తి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడ చూసినా.. ఏ నోట విన్నా రిజర్వేషన్ల మాటే.. వినిపిస్తున్నది.స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకమైన రిజర్వేషన్లను సంబంధిత అధికారులు శనివారం ఖరారు చేశారు.ఈ క్రమంలో ఇనుగుర్తి మండలం ఇన్చార్జి ఎంపీడీవో పార్థసారథి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన వార్డు సభ్యుల మహిళా రిజర్వేషన్లను వివిధ రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో డ్రాలు నిర్వహించి రిజర్వేషన్లను ఖరారు చేశారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన డ్రాలో ఇనుగుర్తి మండల ఎంపిపి,జడ్పీటీసీ రెండు స్థానాలకు ఎస్టీ మహిళ రిజర్వేషన్ మరియు మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం లో నిర్వహించిన డ్రాలో ఇనుగుర్తి మండలంలోని 6 ఎంపిటిసి స్థానాలలో అయ్యగారిపల్లి ఎస్టి మహిళ, ఇనుగుర్తి-1 ఎస్సీ జనరల్, ఇనుగుర్తి-2 బీసీ మహిళ, చిన్ననాగారం బీసీ జనరల్, చిన్నముప్పారం బీసీ జనరల్, కోమటిపల్లి ఎస్టీ జనరల్ రిజర్వేషన్లు ఖరారు అవ్వగా ఇనుగుర్తి సర్పంచ్ స్థానానికి ఎస్సీ జనరల్, చిన్ననాగారం సర్పంచ్ స్థానానికి ఎస్సీ మహిళ, చిన్నముప్పారం సర్పంచ్ స్థానానికి బీసీ మహిళ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇదిలా ఉండగా రిజర్వేషన్లు అనుకూలిస్తే వివిధ స్థానాలకు పోటీ చేయాలని ఎప్పటినుండో వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న ఆశావాహులు రిజర్వేషన్ల దెబ్బకి భంగపడ్డారు. ఒకవైపు రిజర్వేషన్లు ఖరారు చేయగా మరో వైపు కొంతమంది బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడంతో బీసీ రిజర్వేషన్ పిటిషన్ విచారణను హైకోర్టు అక్టోబర్ 8 కి వాయిదా వేసింది.

# ఏటీసీ కేంద్రం ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

**రూ.43 కోట్లతో కేంద్రం ఏర్పాటు**

**ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్: ఏటీసీ కేంద్రం ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని యువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలో 43 కోట్ల తో నిర్మించిన ఏటీసీ కేంద్రాన్ని హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి



తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇన్నోవేషన్ పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఏటీసీ కేంద్రంలో ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో భూపాలపల్లి, కాటారంలో ఐటిసి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎటిసి కేంద్రాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీసీ ప్రిన్సిపాల్ జామ్లనాయక్, కార్మిక శాఖ



సంయుక్త కమిషనర్ రాజేంద్రప్రసాద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఉపాధి కల్పన అధికారి శ్యామల, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



**ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

గీసుగొండ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం గీసుగొండ మండలం కొనయామకుల రైతు వేదికలో గీసుగొండ మరియు సంగెం మండలాలు,15వ,16వ,17వ డివిజన్ లకు చెందిన అర్హులైన 124 లబ్ధిదారులకు 1కోటి 24 లక్షల 14384 విలువ గల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులతో పాటు 36 మందికి రూ.11లక్షల 52వేల 500 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.అంతకుముందు గీసుగొండ మండల పరిధిలో 500 పైచిలుకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని,సిఎం ఆర్ ఎఫ్ పేద ప్రజలకు వరమని .. గతంలో ఎమ్మెల్యే,ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు.పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా



సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం,సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేసామని అన్నారు.200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ,500 రూ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు,డైట్ చార్జీల పెంపు, సన్న బియ్యం పంపిణీ,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి.రియాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సర్పంచ్, ఎంపీటీసీ, వార్డులకు రిజర్వేషన్లు ఖరారు



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీల వారిగా సర్పంచ్, ఎంపీటీసీ, వార్డులకు రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో అధికారులు ఖరారు చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 12 మండలాలకు సంబంధించి 210 సర్పంచ్, 129 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లు ప్రకటించి, ఇందులో మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఆయా మండలాల ఎంపీడీవోల సమక్షంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ ఖరారు చేశారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 1986 వార్డు స్థానాల రిజర్వేషన్లను ఎంపీడీవోలు తీశారు.

## బైక్ తో సహా వరదలో కొట్టుకుపోయిన యువకుడు



మహాముత్తారం, సెప్టెంబర్ 27: మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలకు వాగులు, వంకలు ప్రవహిస్తున్నాయి. వర్షాల వల్ల మహాముత్తారం మండలం ములుగు పల్లి- కాటారం మండలం అంకుశ పూర్ గ్రామ ల మధ్య వాగు ఉధృతి పెరిగింది. ద్విచక్ర వాహనంపై వాగును దాటేందుకు ప్రయత్నించిన రాజు అనే యువకుడు బైక్ తోపాటు కొట్టుకుపోయాడు. ఈత రావడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వరదల నేపథ్యంలో ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# అందాల నెలవు మన పర్యాటకం



## ఆర్ డీ వో రాథోడ్ రమేష్

### అలరించిన సాంస్కృతిక ఉత్సవాలు

### పాఠశాల విద్యార్థులకు ప్యాకేజీ టూర్

### హరిత కాకతీయలో ఘనంగా పర్యాటక ఉత్సవాలు





హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: చరిత్రను, మన సంస్కృతి తెలిపే గొప్ప పర్యాటక ప్రాంతాలు ఉన్న ప్రదేశం మన ఓరుగల్లు అని రాథోడ్ రమేష్ అన్నారు. సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని శనివారం హరిత కాకతీయలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాథోడ్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి సూచికగా ఎదుగుతున్నదని అన్నారు. రామప్ప, లక్నవరం, మేడారం, వెయ్యి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, మేడారం లాంటి చాలా పర్యాటక ప్రాంతాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాని తెలిపారు. అనంతరం జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక పర్యాటక ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. టూరిజం పోటెన్షియల్ ఉన్న ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. పర్యాటక రంగం పై అవగాహన కల్పించడంలో భాగంగా హనుమకొండ జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన , చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పర్యాటక ఆకర్షణలు పెంచడానికి, దేశ విదేశీ పర్యాటకులను వరంగల్ రప్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేసవిలో మిస్ వరల్ పోటీలో పాల్గొన్న సుందరీమణులు నగరానికి తీసుకు రావడం వల్ల మన కీర్తి విశ్వవ్యాప్తం అయింది అని పేర్కొన్నారు. అనంతరం 60 మంది విజేతలు అయిన విద్యార్థులకు రాథోడ్ రమేష్, శివాజీ సంయుక్తంగా ప్రశంసా పత్రాలను అందించారు.

**ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు**

పర్యాటక ఉత్సవాల్లో భాగంగా తాడూరి రేణుక శిష్య బృందం నిర్వహించిన నృత్యాలు అలరించాయి. పర్యాటక ప్రాంతాలను తెలిపే గీతం తో పాటుగా బతుకమ్మ ప్రత్యేక గీతానికి కళాబృందం చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులు హరిత కాకతీయ మేనేజర్ శ్రీధర్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాస్, కుమారస్వామి, ధనరాజ్, కుసుమ సూర్య కిరణ్, కే . లోకేశ్వర్, డీ. చిరంజీవి, శరత్, సతీష్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాకేజీ టూర్...**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి సహకారంతో వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక ప్యాకేజీ టూర్ ను నిర్వహించారు. విద్యార్థుల కోసం వెయ్యి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్ ప్రాంతాలను చూపించి, గైడ్ సహకారంతో ఆయా ప్రాంత చరిత్రను వివరించారు.

# పువ్వులని దేవతలుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

## కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం సాయంత్రం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వేడుకగా మహిళల ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా మహిళలను శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని, పువ్వులని దేవుళ్ళుగా పూజించే పండుగ ప్రపంచంలో ఒక బతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగులందరికీ వారి కుటుంబ సభ్యులకు మరియు జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పేర్కొంటూ ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ వేడుకలతో పాటు అన్ని పండుగలను ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఘనంగా నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు మరియు ఉద్యోగులకు ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొంటూ, జిల్లాలోని ఉద్యోగులందరం జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో



నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే పండుగ బతుకమ్మ అని పేర్కొంటూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలను జరపడం ఆనవాయితీగా వస్తున్నదని బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగినులకు వారి కుటుంబ సభ్యులకు జిల్లా అధికారులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తీరొక్కపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు బైరీ సోమయ్య,డాక్టర్ ప్రవీణ్,పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్,శ్యామ్ సుందర్,మాధవ రెడ్డి, వాసం శ్రీనివాస్,రాజ్యలక్ష్మి,బోనాల మాధవి,మల్లారం అరుణ,పావని,జ్యోత్స్న,రజిత,సరస్వతి,శ్రీలత, రాజమణి, యమున,ఇందిరా ప్రియ దర్శిని,విజయ లక్ష్మి, కత్తి రమేష్,రాము నాయక్, లక్ష్మి ప్రసాద్,రాజీవ్, అనూప్ ,ప్రణయ్,పృథ్వి, నిఖిల్ , అనిల్ రెడ్డి,రాజమణి,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.





# భువనేశ్వరి మాత గా శ్రీ భద్రకాళి అమ్మవారు



హనుమకొండ, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్ధకులు అమ్మవారిని భువనేశ్వరీ మాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భువనేశ్వరీమాత గా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి శబ్దన్య తిథి లక్షణే అని శాస్త్రం కాబట్టి ఈ సారి నవరాత్రులు 10 రోజులు వచ్చాయి. అమ్మవారిని ఐదవ రోజు లలితా మహాత్రిపుర సుందరిగా అలంకరించారు. తరువాత ఆరవ రోజు భవానీ మాతగా అలంకరిస్తాము కానీ ఈ సారి 10 రోజులు నవరాత్రులు వచ్చాయి. కాబట్టి అమ్మవారి యొక్క మరియొక్క స్వరూపమైన భువనేశ్వరీ సకల భువనములకు అధిష్టాత్రి ఆ భువనేశ్వరీ కాబట్టి భువనేశ్వరిగా అమ్మవారిని అలంకరించి పూతారాధనలు నిర్వహించారు. సమస్తమైన ప్రపంచలో ఈ భువనేశ్వరీ భక్తులకు ఎక్కడా ఏ లోటు లేకుండా చేస్తుంది. అమ్మవారికి గంధోత్సవం నిర్వహించారు.



# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకం

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమం**

**పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కుల సంఘం నాయకులు**



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం, అందించిన సేవలు చరిత్రలో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ప్రముఖ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. స్వాతంత్ర్య, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. దేశానికి బాపూజీ మహాత్మా గాంధీ అని, తెలంగాణ కు బాపూజీ కొండా లక్ష్మణ్ అని పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల తరువాత బీసీ కులగణన రాష్ట్రంలో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ప్రభుత్వానికి అండగా బీసీలు నిలవాలని పేర్కొన్నారు. బీసి భవన్, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కు ప్రతిపాదనలిస్తే ఎమ్మెల్యే తో కలిసి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బీసి భవన్ ఏర్పాటు కు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వాటి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఇతర శాఖల అధికారులతో పాటు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చంద మల్లయ్య, నాయకులు గడ్డం కేశవమూర్తి, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.





## జడ్పిటిసి మహిళా రిజర్వేషన్ల లాటరీ ప్రక్రియ నిర్వహించిన జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లాలోని 12 మండలాలకు జడ్పిటిసి మహిళా రిజర్వేషన్లకు లాటరీ ప్రక్రియను ఆదనపు కలక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ తో, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ నిర్వహించారు. మండలాలు వారీగా ముందుగా తెలియజేస్తూ ఆయా మండలాల మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిన చేపట్టి ప్రదర్శింపజేస్తూ ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జిల్లా అధికారి చౌడేశ్వరి ,ఈడీఎం గౌతమ్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ**

**2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు**

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎంపిపి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఎం. సంపత్ రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎంపిపి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల





ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎంపిపి స్థానాల కొరకు ఎస్సి, ఎస్టి, బిసి, అన్ రిజర్వడ్ కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బిసి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 10 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 03 ఎస్.టి., 02 ఎస్.సి., 04 బి.సి., 01 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 05 స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిన కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం.పి.పి.మొత్తం 09 స్థానాలకు గాను 04 ఎస్.టి., 01 ఎస్ సి, 03 బిసి., 01సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 03 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గెజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా లలిత త్రిపుర సుందరి దేవి అవతారం



వెంకటాపురం నూగూరుసెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రజక బజారులో వేంచేసి ఉన్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలలో దుర్గ మాత కి కూసం సాంబశివరావు సత్యవతి దంపతుల చేతుల మీదు గా వేదపండితులు సుబ్బయ్య అర్చకులు వేదమంత్రోచరణలతో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఐదవ రోజు అమ్మవారు లలిత త్రిపురసుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు ఆ దుర్గామాత ఆశీస్సులతో గ్రామాలన్నీ పాడి పంటలతో పచ్చని పంట పొలాలతో వారి వ్యాపారాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దుర్గాదేవిని





వేడుకున్నట్లు భక్తులు తెలిపారు ఈ కార్యక్రమానికి ఎటువంటి ఆటంకములు కలగకుండా భవాని కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులుకూసం సాంబశివరావు సోమయ్య సద్ద నపు నరసింహ చారి కల్లూరు సురేష్ కూసం మహేష్ నాగరాజు మహేష్ కొండపర్తి గణేష్ పోలోజు రాజేంద్రప్రసాద్ చంద్రకళ పోలిన శివ రాచకొండ రాము నెహ్రూ బెజ్జని సత్తిబాబు గండేపల్లి సతీష్ గుర్రం పుల్లారావు కొండపర్తి సాయి కల్లూరి జాను కొండపర్తి శివకృష్ణ కల్లూరి భాను రాముల రాంబాబు కంటేం ముత్తయ్య సర్వీస్ రాజేష్ కొండపర్తి లక్ష్మణ్ సాయి కల్లూరి శ్యాము కొండపర్తి సాయి కల్లూరు గణేష్ కొండపర్తి వెంకటేష్ కల్లూరు సర్వీస్ కంటెం రాజశేఖర్ కంటేం అశోక్ కొండపర్తి రామ సాయి తుమ్మ సుశాంత్ కూసం యశ్వంత్ లక్ష్మీ సాయి తేజతదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల లో యాదవుల జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి

### తెలంగాణ యాదవ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షుడు మాదం సాగర్ యాదవ్

ములుగు రూరల్, సెప్టెంబర్ 27 ( మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసి క్రమంలో జనాభా దమాశా ప్రకారం యాదవులకు సీట్లు కేటాయించాలని తెలంగాణ యాదవ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షుడు మాదం సాదర్ యాదవ్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా కేంద్రం లో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు గొర్రె శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సాగర్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు స్థానిక సంస్థలలో సీట్లు ఏ పార్టీ అమలు చేస్తుందో ఆపార్టీకి యాదవులు కట్టుబడి ఓట్లు వేస్తారని తెలి పారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ అధ్యక్షుడు బైకని విష్ణు యాదవ్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో యాదవ సదస్సును స్థానిక సంస్థల ఎన్నికలముందు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేషబోయిన సాంబయ్య యాదవ్, కోరే రవి యాదవ్, ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు నర్రావుల వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు వేల్పుల బుచ్చయ్య యాదవ్, జిల్లా కార్య దర్శులు నర్రావు ల ప్రసాద్ యాదవ్, కన్నె బోయిన సమ్మయ్య యాదవ్, బక్కరాజ్ కుమార్ యాదవ్, బండి మల్లేష్ యాదవ్, వేంకటాపూర్ మండల అధ్యక్షులు కాగిత రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 27,మేజర్ న్యూస్(సూర్య):దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా వద్ద శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దాతలు, శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాతలు కమిటీ సభ్యులు,గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి రూ. 26 వేల ఆర్థిక సహాయం

గీసుగొండ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ గ్రామానికి చెందిన తాటికొండ నాగభూషణం ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆయన గీసుకొండలో 1983-84 సంవత్సరంలో పదవ తరగతి చదువు కున్నాడు. అతనితో పాటు పదవ తరగతి చదువుకున్న మిత్ర బృందం శనివారం ఆ కుటుంబానికి రూ.26 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు పోలీస్ ధర్మారావు, మారుపాక సుధాకర్ రెడ్డి,కోల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

### తోటకూరి శ్రీకాంత్ గౌడ్



ములుగు రూరల్, సెప్టెంబర్ 27 ( మేజర్ న్యూస్ సూర్య) : స్వాతంత్ర్య పోరాటంతోపాటు తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో వారి పోరాట స్ఫూర్తి మరువలేనిదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూతం అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ కొనియాడారు. కొండా లక్ష్మణ్ బూపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం మంత్రి పదవికి తొలి రాజీనామా చేసి తెలంగాణ సాధించే వరకు రాజీనామాకు కట్టుబడే ఉన్నారని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తెలంగాణ సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు బట్ట మురళి కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటపల్లి సురేష్, మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు జింక వేణు తదితరులు పాల్గొన్నారు.



## 41 రకాల నైవేద్యంతో అమ్మవారికి పూజలు

### మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గ మాత

గోవిందరావుపేట, సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య): దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం దుర్గాదేవి శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో గ్రామాల్లో దుర్గాదేవి భక్తులచే పూజలు అందుకుంటుండగా శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో గల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు 41 రకాల ప్రసాదాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని మాల వేసుకున్న మాలధార స్వాములు, ఆలే కమిటీ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# యువత ఉపాధి అవకాశలు మేరుగు పరుచుకోవాలి



### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

### అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు సన్మానం

వర్ధన్నపేట సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : యువత ఉపాధి అవకాశలను మేరగుపరుచు కోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు లు చైర్మన్అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఎండి అన్వర్ సంబందించిన ఏఆర్ సిబి ని, కొండేటి బాలకృష్ణ ఆటో మోబైల్ షాపులను ఎమ్మెల్యే నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువతక ఉపాధి అవకాశలు కల్పించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి యువతలో స్కిల్స్ డెవలప్మెంట్ మేరుగుపరిచేందకు వివిధ కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థులకు ట్రైనింగ్ ఇప్పించడం జరుగుతుం దని అన్నారు. ఇంటర్మీడియట్లో ప్రత్యేక కోర్సులు ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలో య వతి యువకులు సమాయం వృధ చేయకుండా స్కిల్స్ డెవలప్మెంప్ దృష్టి సారించాలని సూచించారు.

**ఆకేరు అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యేకు సన్మానం....**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆకేరువాగుపై పార్క్ అభివృద్ధికి కృషి చేయాలని పలుమార్లు వినతిపత్రాలు సమర్పించడంతో స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరు



చేయడానికి కృ షి చేసినందుకు పట్టణ కేంద్రానికి చెందిన నందిపాక భాస్కర్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు, మార్నేని రవీం దర్రావులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. వర్ధన్నపేట మున్సిపలిటి అభివృద్ధికి రూ.15 కోట్లు మం జూరులో భాగంగా ఆకేరువాగు ఒడ్డున పార్కు అభివృద్ధికి రూ.50లక్షలు నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని నందిపాక భాస్కర్ ఎమ్మెల్యే నాగరాజును వేడుకున్నారు. ఆకేరువాగుపై పార్కు అభివృద్ధి చేసినట్లయితే వర్ధన్నపేట రూపురేఖాలు మారుతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపలిటి ఇంచార్జీ అనిమిరెడ్డి కృష్ణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, నాయకులు చీటురి రాజు, బెజ్జం పపారావు, అంతోతు బిక్షపతి, విలసరావు వెంకన్న, పులి శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ ఉద్యమం కోసం సర్వం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్

### పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్): నిజం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ విముక్తి ఉద్యమంలో భాగస్వామ్యంగా ఉంటూ తన సర్వస్వాన్ని తెలంగాణ ఉద్యమం కోసం ధారపోసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్ అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకొని శనివారం 2025 సెప్టెంబర్ 27న ములుగు జిల్లా సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం. సర్దార్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవికి రాజీనామా చేయడమే కాకుండా తన ఆస్తుల్ని తెలంగాణ ఉద్యమానికి అంకితం చేయడం గొప్ప త్యాగానికి నిదర్శనమని అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ విముక్తి ఉద్యమంలో ఆయన భాగస్వామిగా ఉండటం యువతకు ప్రేరణ కలిగించే విషయం అని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను కొత్త తరానికి




చేరవేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిప్ప అశోక్, మాజీ అధ్యక్షులు డి.పి. జనార్దన్, చేనేత సంఘం జిల్లా నాయకులు కందగట్ల సారయ్య, శ్రీ మర్కెండయ పరపతి సంఘం అధ్యక్షులు బాసని రాంమూర్తి, జిల్లా పద్మశాలి సంఘం సెక్రటరీ కె. వేణుగోపాల్, పద్మశాలి సంఘానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ సిటిజెన్ చిందం రాజమల్లు, జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవ్యులు, బీసీ శాఖకు చెందిన ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.






# ఆదర్శప్రాయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

## డి.ఎస్.పి సూర్యనారాయణ

కాటారం, సెప్టెంబర్ 27, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు తపించిన ఆదర్శప్రాయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాటారం డి ఎస్ పి సూర్యనారాయణ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లి కూడలిలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బాపూజీ 110 వ జయంతి ఉత్సవాలను కాటారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి సూర్యనారాయణ, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పేదలకు, సఫాయి కార్మికులకు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దోమల సమ్మయ్య,మహదేవపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఓ బి సి అధ్యక్షులు పోలు మొండయ్య, యూత్ నాయకులు కటకం అశోక్, విశిష్ట అతిథులుగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, మాజీ జెడ్పీటిసి ఆంగోతు సుగుణ, మాజీ ఎంపీటీసీ జాడీ మహేశ్వరి, పిల్లమారి త్రివేణి, చీమల రాజు, మాచర్ల రాజేందర్, కొండా వెంకటేశ్వర్లు, పులి అశోక్, గాదె రమేష్, దాసరి గట్టయ్య, పలనాటి బలరాం, వలస



వెంకటేశ్వర్లు, అమృతం సంతోష్, మాచర్ల సత్యం, ఎలగం సత్యనారాయణ, కనుకుట్ల తులసి శ్రీనివాస్, పల్నాటి రాజయ్య, మోత్కూరు రవి, ఎలగం రాజేశం, గుడిమల్ల శ్రీనివాస్, బత్తుల శ్రీకాంత్, సంగెం శ్రీనివాస్, జల్లారం మల్లయ్య, దోమల రాజశేఖర్, సురేష్, బాబు, గాదె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి



## ఎన్నో ప్రజా పోరాటాలు చేసిన చరిత్ర అయనది

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్:కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని స్వాతంత్ర్య ఉద్యమం నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఎన్నో ప్రజా పోరాటలు చేసిన చరిత్ర మన కొండా లక్ష్మణ్ బాపూజీ కి దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన





విగ్రహాన్ని ఆవిష్కరించగా పూలమాల వేసి నివాళులర్పించారు, వారి పోరాట స్ఫూర్తిని భావితరాల యువత పునికి పుచ్చుకుని ఆదిశగా పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి కి శాలువ కప్పి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్,కో కన్వీనర్,అడ్డగట్ల శ్రీధర్, గొర్లవీడు గ్రామ సీనియర్ నాయకులు నరసయ్య, పద్మశాలి కుల పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ సంఘం ఆవిర్భావ వేడుకలు

చిట్యాల ,సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్: అంబేద్కర్ యువజన సంఘం 49వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ ఆధ్వర్యంలో జెండాను ఎగరేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్యలు పూల మాలలు వేసి అలంకరించారు. అనంతరం మల్లయ్య కిష్టయ్యలు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభివృద్ధికి పాటు పడటం, భారత రాజ్యాంగం ద్వారా ప్రపంచ మేధావి డాక్టర్ బాబా డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంలో హక్కులు18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కుల మతాలకు ఆతీతంగా ఓటు హక్కు కల్పించారని స్వేచ్ఛ సమానత్వంతో కలిసి ఉండాలని తెలిపారు. గ్రామాలలో అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేసి అంబేద్కర్ ఆశయాలాను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసారపు నరేష్, గడ్డం సదానందం, పర్లపల్లి కుమార్, అంబాల రాజు, పాముకుంట్ల చందర్, గుర్రం తిరుపతి, మైదం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాలరి వలకు భారీ కొండచిలువ లభ్యం



వర్ధన్నపేట సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని చెరువులో చేపల కోసం జాలరి వేసిన వలలో కొండ చిలువ పాము చిక్కుకొని మృతి చెందింది. చేపల కోసం ఏర్పాటు చేసుకున్న వలలో పామును చూసి జాలర్లు అవాక్కయ్యారు. స్థానికులు మరి కొంతమంది కలిసి కొండ చిలువను బయటకి తీశారు. భారీ కొండచిలువ పామును చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. చెరువు లో కొండచిలువ పాము చేపల కోసం వేసిన వలలో చిక్కుకొని మృతి చెందడం పై జాలర్లు చేపల వేటకు వెళ్లాలి అంటే భయాందోళనకు గురవుతున్నారు.

## స్థానిక ఎన్నికల రిజెర్వేషన్లు ఖరారు




జెడిమల్లంపల్లి, సెప్టెంబర్23( మేజర్ న్యూస్ సూర్య) ములుగు జిల్లాలో జెడీపీటీసీ రేజెర్వేషన్లు 1.ములుగు- ఎస్టీ జనరల్ 2.వెంటాపూర్ ఎస్సి జనరల్3.గోవిందరావుపెట్ బీసీ మహిళ 4.తాడ్వాయి బీసీ జనరల్ 5.ఏటూరునాగారం ఎస్టీ జనరల్ 6.కన్నాయిగూడెం ఎస్సి మహిళ 7.మంగపేట జనరల్ మహిళ 8.వెంకటాపురం ఎన్ ఎస్సి మహిళ 9.వాజేడు బీసీ జనరల్ 10.మల్లంపెల్లి బీసీ మహిళ మల్లంపల్లి గ్రామంలో సర్పంచ్ స్థానాలు వార్డుల వారీగా 1వ వార్డ్ బీసీ మహిళ 2వ వార్డ్ బీసీ జనరల్ 3వ వార్డ్ జనరల్ మహిళ 4వ వార్డ్ జనరల్ 5వ వార్డ్ జనరల్ 6వ వార్డ్ జనరల్ 7వ వార్డ్ బీసీ మహిళ 8వ వార్డ్ జనరల్ మహిళ 9వ వార్డ్ ఎస్సి మహిళ 10వ వార్డ్ ఎస్సి జనరల్ 11వ వార్డ్ బీసీ జనరల్ 12వ వార్డ్ బీసీ జనరల్ ఇట్టి విషయంలో జనాలు సంతోషం వ్యక్తం చేశారు.



# ఆరవ రోజు దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

## లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





గణపురం,రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6 వ రోజు శని వారం దుర్గా మాతకు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వ ర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అ లంకరించారు. అనంతరం దుర్గామాత లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

# అధైర్య పడవద్దు కాంగ్రెస్ అండగా ఉంటుంది

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య



మల్హార్, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పరిధిలోని కిషన్రావుపల్లి లో ఇటీవల మృతి చెందిన కోరవైన రాజయ్య దశదిన కర్మ కార్యక్రమానికి శనివారం తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ రాజు నాయక్, నాయకులు చంద్రునాయక్, అడువాల మహేష్, అడువాల శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు నాయక్, బియ్యని రాజమౌళి తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు బీసీల పోరాట విజయం

## బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం

## జీవో నెంబర్ 9 విడుదల చేయడం హర్షణీయం

## బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవాలని చూసేవారి భారతం పడతాం

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హసన్పర్తి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): హన్మకొండ ఇంద్రనగర్ కాలనీ జంక్షన్ లో శనివారం బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా నాయకులు తెల్ల సుగుణ కిషోర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా వచ్చిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం ఎంతో హర్షినియమని,ఇది బీసీల పోరాట విజయంగా తాము భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగనన చేసి అసెంబ్లీలో చట్టం చేసిన తర్వాత బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, పిసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచాలని గత 22 నెలలుగా బీసీ సమాజం పోరాడుతున్నదని, బీసీల పోరాటం మూలంగానే గత 20 నెలలకు ముందే స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆకాంక్షలను గౌరవించి నేటి వరకు ఎన్నికలు నిర్వహించలేదని ఇక ఇప్పుడు అనివార్య పరిస్థితుల్లో రాష్ట్ర హైకోర్టు తీర్పు దరిమిలా బీసీ రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ముందుకు వెళ్లడం స్వాగతించాల్సిన పరిణామన్నారు. బీసీ రిజర్వేషన్లను కోర్టుల ద్వారా అడ్డుకోవాలని దయచేసి ఎవరు ప్రయత్నించవద్దని, బీసీ రిజర్వేషన్ల పెంపుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు సహకరించిన విధంగానే ఇప్పుడు కూడా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీలకు న్యాయబద్ధంగా జనాభా తమాషా ప్రకారం 60 శాతం రిజర్వేషన్లు దక్కల్సి ఉన్న 18 శాతం రిజర్వేషన్లు బీసీలు కోల్పోతూ 42 శాతానికి పరిమితమైన విషయాన్ని రిజర్వేషన్ వ్యతిరేకులు గుర్తించుకోవాలని ఆయన కోరారు. బీసీల జనాభా దామాషా కంటే ఒక శాతం ఎక్కువ ఉన్నా ఎవరైనా అడ్డుకోవచ్చని బీసీ జనాభా కు తక్కువగా రిజర్వేషన్లు అమలు జరుగుతుంటే అడ్డుకోవాలని చూడడం వారి బీసీ వ్యతిరేక భావానికి నిదర్శనమన్నారు బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకున్న బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లో సహించబోదని వారిని రాజకీయంగా భూస్థాపితం చేసి వారిని భరతం పట్టి వరకు ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, తెలంగాణా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ మహిళా సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెలా శోభరాణి, బీసీ మహిళా సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మడిశెట్టి అరుంధతి, సౌమ్య, కవిత, బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు గొట్టే మహేందర్, రవికిరణ్, దుస్సా నవీన్, మండల సమ్మయ్య ముదురాజ్, చెప్యాలా మణికంఠ, అమిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న మేనం శ్యామ్




## తెలుగు బాష కల్చరల్ అసోసియేషన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో అందజేత

మల్హార్, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ప్రజా వాయిస్ సిఈఓ మేనం శ్యామ్ కు విజయవాడలోని గాందినగర్ లో డాక్టర్ ధనాశి ఉషారాణి తెలుగు బాష కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో విశేషమైన ఆయా రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి ఈ అవార్డులను అందజేశారు. ఈ అవార్డులను ఆంద్రప్రదేశ్ డాక్టర్లు, లాయర్లు, సినీ ప్రముఖులకు సీనియర్ జర్నలిస్టులకు అవార్డులు ప్రదానం చేయగ తెలంగాణ నుండి నలుగురు జర్నలిస్టులను గుర్తించి ఉత్తమ జర్నలిస్టు అవార్డు తో పాటు మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా మేనం శ్యామ్ మాట్లాడుతూ జర్నలిస్టులను ఎంకరేజ్ చేస్తున్న డాక్టర్ ఉషారాణి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనతో పాటు అవార్డును అందుకున్న జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ వేదికగా ఇంత పెద్ద అవార్డు రెండో సారి దక్కడం గర్వంగా ఉందని ఆ కనకదుర్గాదేవి ఆశీస్సులతో మరింత ముందుకు వెళ్లి జర్నలిస్టు గా ప్రజల తరుపున ప్రజా గొంతుకగా మా ప్రజా వాయిస్ ఉంటదని తెలియజేశారు. ఈ సందర్భంగా తాడిచెర్ల మారు మూల గ్రామంలో పుట్టి పెరిగి హైదరాబాద్ నగరంలో ప్రజా వాయిస్ సిఈఓ గా చానల్ స్థాపించి జర్నలిస్టుగా అనేక మంది బడుగు బలహీన వర్గాల గొంతుకై నిలుస్తు ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకోవడం పట్ల తాడిచెర్ల గ్రామంలోని పలువురు హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



## - అధిక సంఖ్యలో పాల్గొన్న పద్మశాలి కులస్తులు

శాయంపేట, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : ఆచార్య కొండా లక్ష్మణ బాపూజీ 110వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. జయంతి వేడుకలలో పద్మశాలి కులస్తులతో పాటు, బీసీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బేసి కులాల హక్కుల సాధనకోసం పోరాడిన మహనీయుడని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఎంతో కృషి చేశారని, బాపూజీ సేవలు మరువరాని అని అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను గుర్తించి ఆయన జీవిత చరిత్రను ప్రభుత్వ పార్యపుస్తకాలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భారతరత్న బిరుదును కూడా ఇప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల శాఖ అధ్యక్షులు వంగరి సాంబయ్య, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, పద్మశాలి జిల్లా కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ బాసని బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బాసని ప్రకాష్,నాయకులు రంగు మహేందర్,చిందం రవి,బాసని మార్కండేయ,శాంతా రవి, వలపదాసు చంద్రమౌళి, మామిడి మారుతి, బాసని సాయి కృష్ణ, తుమ్మ ప్రభాకర్, బాసని చంద్రమౌళి, శ్రీనివాస్, పరిమళ్ళ నోములేష్,చిందం సాయి,బాసని అఖిల్,చల్లా శ్రీనివాస్,బత్తుల శ్రీధర్,బీసీ నాయకులు వినుకొండ శంకరాచారి,దుబ్బాస కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు దసరా బతుకమ్మ ఖర్చుల భయం

## చందాలు ఇవ్వాలని విన్నపాలు
## పాలకవర్గాలు లేకపోవడం గతంలోలాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఇబ్బందుల్లో కార్యదర్శులు

నడికుడ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య గ్రామాలలో బతుకమ్మ దసరా పండుగ వచ్చిందంటే గ్రామస్తులు ప్రజలు ఆడబిడ్డలు తల్లి గారి ఇంటికి వచ్చి బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం గ్రామాల లో ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గం ఉండడం ప్రభుత్వం ముందస్తుగా బతుకమ్మ దసరా పండుగ కోసం ప్రత్యేక గ్రాంటు ద్వారా నిధులు విడుదల చేయడంతో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది ఇతర కూలీలతో పాటు బతుకమ్మ ఆడే ప్రదేశంలో రోడ్ల వెంబడి మొరం పోయడం కరెంటు వైర్లుబిగించడం విద్యుత్ దీపాలు వెలుగు లో రాత్రి 10 గంటల వరకు బతుకమ్మలు ఆడుకునేవారు. అయితే గత రెండు సంవత్స రాలుగా గ్రామపంచాయతీలో ఎన్నికల నిర్వహించ కపోవడం పాలకవర్గా లు లేకపోవడం గ్రామస్తు లకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లేకపోవడం కొన్ని గ్రామాలకు ఇన్చార్జ్ కార్యదర్శిగా కొందరు కొన సాగడం గ్రామాలలో ప్రజలు ఇంటి పన్ను సకాలంలో చెల్లించకపోవడంతో గ్రామంలో అభి వృద్ధి పనులు చేపట్టేందుకు కార్యదర్శులు ఇబ్బందులు ఆందోళన చెందుతున్నారు. తాము పని చేస్తున్న గ్రామాలలో పనులు చేయక పోతే ప్రజల నుండి నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని అందుకు ప్రత్యామ్నాయంగా మార్గాలు నిధుల వేటలో పంచాయతీ కార్యదర్శులు నిమగ్నమైనట్టు సమాచారం. అందులో భాగంగా గతంలో గ్రామపంచాయతీలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రామ సచివాలయానికి ఆహ్వానించి పరిస్థితి వివరించి పంచాయతీ కార్యదర్శులు విరాళాలు అందజేయాలని తెలియజేయడం సమ స్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. కొందరు పంచాయతీ కార్యదర్శులు తమకు పరిచయం ఉన్న నేతల వద్ద పనులు చేయాలని కోరుతున్నట్టు సమాచారం. మరికొందరు పంచాయతీ కార్య దర్శులు మాత్రం గ్రామ పంచాయతీలో నిధులు వచ్చిన తర్వాత మీకు డబ్బులు చెల్లిస్తామని అందుకుగాను బతుకమ్మ దసరా ఏర్పాటు చేయాలని కోరడం అందుకు కొందరు అంగీకరించడం మరికొన్ని గ్రామాల్లో అంగీకరించ కపోవడంతో పంచాయతీ కార్యదర్శులు నానా అవస్థ పడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీగా బరిలోకి నిలవాలని భావి స్తున్న నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బతుకమ్మ దసరా పండుగ ఏర్పాట్లలో ముందుకు వస్తుండగా ఆర్థిక స్తోమత లేని నాయ కులు మాత్రం బతుకమ్మ దసరా ఏర్పాట్లకు అవసరమైన నిధుల కోసం తమకు పరిచయం ఉన్న వ్యక్తుల వద్ద డబ్బులు చేయబదలుగా ఇవ్వా లని అడుగుతున్నట్లు సమాచారం. ఆర్థిక బలం ఉండి రాజకీయంగా పలుకుబడి ఉన్న అధికార పార్టీ నేతలు కొన్ని గ్రామాలలో బతుకమ్మ దసరా పండుగ ఏర్పాట్లు నిమగ్నం కాగా ఆర్థిక స్తోమత లేని వారు మాత్రం అధికార పార్టీ నేతలు కొన్ని గ్రామాల్లో పట్టించుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులకు గురవుతున్నట్టు సమాచారం.




# పంటను కాపాడు కోవడానికి వస్తే ప్రాణాలు కోల్పోవడానికి వచ్చే



కొడకండ్ల,సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) యూరియా బస్తా కోసం ఒక రైతు గ్రోమోర్ వద్ద లైన్ లో నిలబడగా పాముకాటు గురైనాడు. స్థానికుల వివరాల ప్రకారం మఁద్రికుంట తండాకు చెందిన ధరావత్ బాలు తండ్రి లచ్చ వయస్సు 55 అయినటువంటి ఇతను శనివారం ఉదయం యూరియా బస్తాల కోసం లైన్ లో నిలబడగా పాముకాటు గురైనాడు. ఆగ్రోస్ వద్ద లైన్ లో నిలబడగా బండల కింద నుండి పాము కాటు వేయడంతో అతను గమనించి స్థానికులకు సమాచారం ఇవ్వగా వెంటనే అతడిని కొడకండ్ల ప్రభుత్వ దవాఖానకు తీసుకుపోయి ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది. సకాలంలో సిబ్బంది ట్రీట్మెంట్ చేయగా పెద్ద ప్రాణాపాయము నుండి బయటపడ్డాడని అతను తెలిపాడు.

# బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

## - చింతకింది కుమారస్వామి



నల్లబెల్లి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య, కొండా లక్ష్మణ్ బాపూజీ కలలుగన్న సమ సమాజం కావాలంటే బహుజనులు రాజ్యాధికారం సాధించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింద కుమార్ స్వామి అన్నారు. శనివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సామాల వీరన్న , బొద్దుల నర్సయ్య నేతృత్వంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా, నిజాం రజాకార్ల దౌర్జన్యాలు, అగ్రకులాలు, భూస్వామ్య వెట్టిచాకిరి, అణిచివేత, బానిసత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉడుత రాజు, జక్కుల రవి, కోల లింగయ్య ,భూస కుమారస్వామి, గుండెబోయిన రాజన్న, కన్నం సాల్మన్, బాబు, బుట్టి జయాకర్, తంగెళ్ళ వేణు, చంద్రమౌళి పాల్గొన్నారు.

# సౌత్ జోన్ అథ్లెటిక్స్ కేసిరెడ్డిపల్లి గ్రామస్థుడికి రజతం

## - రజత పతకం సాధించిన సునీల్ కుమార్



బచ్చన్నపేటసెప్టెంబర్ 27 మేజర్ న్యూస్( సూర్య) గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించిన 36వ సౌత్‌జోన్ అథ్లెటిక్స్లో బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామస్థుడు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమ స్)కు చెందిన బీఏ ప్రథమ సంవత్సరం చదువు తున్న జి.సునీల్ కుమార్ 18 ఏళ్ల షాట్పుట్ వి భాగంలో రజత పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జితేందర్ రెడ్డి గ్రామస్థులు, కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ టి.కళ్యాణి, అధ్యాపక బృందం, బోధనేతర అభినందనలు తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

## - పాలకుర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ



పాలకుర్తి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్న మూడు తరాల ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించడం ద్వారా ఆయనకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు,కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్,జనగామ జిల్లా పోపా సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య,తో కలిసి సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ తొలిదశ,మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని,1969వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని,నేటి హుస్సేన్ సాగర్ ఒడ్డున ఆయన జలదృశ్యం పేరుతో నివాసం ఏర్పాటు చేసుకుని ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేదికగా మార్చారని,జలదృశ్యంలోనే తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసి ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరిట హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని,జనగామ జిల్లా కేంద్రంలో ఆ మహనీయుని పేరిట బీసీ సంక్షేమ భవనం,ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,అతి సామాన్య కుటుంబం నుండి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం బాపూజీది అని,సహకార వ్యవస్థ బలోపేతం చేసి వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని,బాపూజీ ఘనతను భావితరాలకు తెలిసేలా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి వరప్రసాద్, చిలుకమారి శ్రీధర్,కామారపు సునిల్, చిదురాల దేవేందర్,ఈగ శ్రీను, ఎనగందుల శ్రీనివాస్, రాపోలు రాంబాబు, వైట్ల పుండరీకుడు మార్గం సారంగపాణి, మార్గం సతీష్, పొన్నాల వీరయ్య, చిలుకమారి శ్రీధర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

## - లింగాలఘనపూర్ ఎస్ఐ శ్రావణ్ కుమార్



లింగాలఘనపురం సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు,ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దని పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్,సెక్యూరిటీ గార్డ్,సర్వెంట్ గా నియమించుకోవాలి.సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్,ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయాలనీ ఆయన అన్నారు.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభమని ఆయన అన్నారు.

# దళితులకు రిజర్వేషన్ లేకుండా చేస్తున్న నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి

ఏటూర్ నాగారం సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ ఏటూరునాగారం మండలం కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి సభ అధ్యక్షత వావిలాల జనార్దన్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్ష వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ రామరాజు నేత విచ్చేసి మాట్లాడుతూ నాటి ఎమ్మెల్యే నేటి తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమా శాఖ మంత్రి ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు 7 గ్రామపంచాయతీలో ఒక్క ఎస్సీ రిజర్వేషన్ కూడా లేకపోవడం బాధాకరం 1957 ఎన్నికల ఎస్సీ రిజర్వేషన్ గ్రామపంచాయతీలో ఉండేది కాంగ్రెస్ పరిపాలనలో దళితులకు 7 గ్రామ పంచాయతీల దళితులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి డిక్లరేషన్ చేసినప్పుడు డిక్లరేషన్ ఉన్న అమలు చేయకుండా ఉన్న గ్రామపంచాయతీలో ఎస్సి రిజర్వేషన్ తీసేయడమనేది కాంగ్రెస్ పార్టీకి ముందు నుండి ఆనవాదిగా ఉంది గ్రామపంచాయతీలో ఎస్సీలు జనాభా ప్రాతిపాతికంగాఎక్కువ శాతం ఉన్నా కూడా రిజర్వేషన్ ఇవ్వకపోవడం అనేది దుర్మార్గం దళితులు కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండాల రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ దళితులకు పెద్దపీట వేస్తామని ఏటూరునాగారం మండలంలో దళితులందరూ ఒక తాటిపైకి రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం ఏటూరునాగారం మండల అధ్యక్షులు వీనుకోళ్ల చక్రవర్తి జిల్లా కౌన్సిల్ మెంబర్ గద్దల హరిబాబు మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్ మండల ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు మండల కార్యదర్శి ఈర్సవడ్ల జగన్ కుమ్మరి సత్యం రవి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ పండుగ

## - జిల్లా కోఆర్డినేటర్ చింత రమేష్





గూడూరు సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ పండుగ అని జిల్లా కోఆర్డినేటర్ చింత రమేష్ అన్నారు శనివారం రోజున మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు బతుకమ్మ వేడుకలకు హాజరైన జిల్లా కోఆర్డినేటర్ చింత రమేష్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే రంగు రంగు పూలతో ప్రకృతిని ఆరాధించే పండుగ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్డెంట్ డాక్టర్ వీరన్న ఆస్పత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

- 42 శాతం బీసీ రిజర్వేషన్‌తో జీవో జారీ
- పెద్దవంగర జెడ్పీటీసీ-ఎస్సి (మహిళ),ఎంపీపీ బీసీ (జనరల్)
- గ్రామాలలో మోగనున్న 'స్థానిక' నగారా
- ఉత్సాహంలో ఆశావహులు




పెద్దవంగర సెప్టెంబర్ 27 (సూర్య న్యూస్) ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని జారీ చేస్తూ బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ శనివారం జడ్పీ చైర్మన్,జెడ్పిటిసి, ఎంపీపీ,ఎంపీటీసీ, సర్పంచ్, వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు.పెద్దవంగర మండలం జెడ్పిటిసి ఎస్సి జనరల్ కాగా ఎంపీపీ మాత్రం బీసీ జనరల్ అయింది. పెద్దవంగర మండలంలోని ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు ఈ క్రింది విధంగా ఖరారయ్యాయి.

పెద్దవంగర మండల ఎంపిటిసి రిజర్వేషన్లు

ఆవుతాపురం - బీసీ జనరల్
గట్లకుంట - బిసి మహిళ
పోచంపల్లి - బీసీ జనరల్
వడ్డేకొత్తపల్లి - బీసీ జనరల్
కొరిపల్లి -ఎస్టి జనరల్
చిన్నవంగర - ఎస్టి మహిళ
బొమ్మకల్ - జనరల్ మహిళ
పెద్దవంగర- ఎస్సీ మహిళ
చిట్యాల - ఎస్సీ మహిళ

గ్రామాల వారిగా సర్పంచ్ రిజర్వేషన్ల ఖరారు.

1.అవుతాపురం - జనరల్
2.పోచంపల్లి - ఎస్సీ జనరల్
3.రాజామాన్సింగ్ తండా - ఎస్టి మహిళ
4.పడమటి తండా - ఎస్టి మహిళ
5.గట్లకుంట - బీసీ మహిళ
6.కాన్వాయ్ గూడెం - బీసీ జనరల్
7.కొరిపల్లి - జనరల్
8.వడ్డేకొత్తపల్లి - ఎస్సీ మహిళ
9.బోత్తల తండా ఎస్టి జనరల్
10.పోచారం - బీసీ జనరల్
11.బొమ్మకల్ - బీసీ జనరల్
12.కంద్య తండ - ఎస్టి మహిళ
13.చిట్యాల - ఎస్సీ జనరల్
14.బావోజి తండా - ఎస్టి జనరల్
15.చిన్నవంగర - మహిళా జనరల్
16.బిసి తండా - ఎస్టి జనరల్
17.ఎల్బీ తండా - ఎస్టి జనరల్
18. ఆర్ సి తండా - ఎస్టి జనరల్
19.పెద్దవంగర - బీసీ మహిళ
20.ఉప్పరగూడెం - జనరల్ మహిళ
21.రామోజీ తండా - ఎస్టి మహిళ
22.టీక్యా తండా - ఎస్టి జనరల్
23.మోత్యా తండా - ఎస్టి మహిళ
24.జయరాం తండా - ఎస్టీ మహిళ
25.ఒంపు తండా - ఎస్టి జనరల్
26.ఆర్ కె తండా - ఎస్టి మహిళ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అన్ని గ్రామాలలో వార్డుల రిజర్వేషన్లను కూడా చేశారు. రిజర్వేషన్ల ఖరారుతో గ్రామాలలో ఆశావాహులు ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

- బతుకమ్మ పండుగ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక
- వైద్యాధికారి డాక్టర్ కవిత





దంతాలపల్లి,సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యాధికారి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో పల్లె దబాఖాన, ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.అల్లాద వాతావరణంలో సాగిన బతుకమ్మ వేడుకలు బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో అంటూ హుషారుగా పాడిన పాటలు ఆట పలువురుని అలరించాయి.తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ, ఆటా పాటలు పాడారు. సందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత సమైక్యతకు ప్రతీక, ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు. మహిళల సాధికారతకు సమాజంలో వారి పాత్రకు ప్రతీక అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయత పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనమన్నారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్లు వాణి,చైతన్య,అనూష, సుభద్ర,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ కోసం చెత్త చెదారం తొలగింపు



ఎనుమాముల, సెప్టెంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: నగరంలోని 19వ డివిజన్ లో సద్దుల బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లకొండ హరికుమార్ ఆధ్వర్యంలో కోటిలింగాల రోడ్డు నుండి ఎస్సార్ నగర్ కట్ట మైసమ్మ గుడి రోడ్డు, చాపల కుంట చెరువు దగ్గర మున్సిపల్ సిబ్బంది చేత చెత్త చెదారాన్ని పూర్తిగా తొలగించారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య. మున్సిపల్ జవాన్ తూర్పాటి ప్రభాకర్, దసరా ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు పడాల శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శి కందికొండ కిరణ్ కుమార్ ,రాకేష్, సింగ్, దేవర ప్రసాద్, నెల్లుట్ల సాగర్, బుర్రి అనిల్, పిట్టల సంజీవ, పల్లకొండ గోపి,గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం పొంచి ఉన్న గృహ నివాసాలు పరిశీలన





లింగాలఘనపురం సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండల కేంద్రంలో గుమ్మడివెల్లి గ్రామంలో భారీ వర్షాల వల్ల ప్రమాదం పొంచి ఉన్న ఇండ్లను లింగాలఘనపూరం ఎమ్మార్వో రవీందర్ సందర్శించి, వారిని గుమ్మడివెల్లి యుపిపిస్ స్కూల్ సురక్షిత ప్రాంతం నందు తాత్కాలికంగా ఉండాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిటీ షాకీర్ , గుమ్మడివెల్లి కార్యదర్శి, పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత



దంతాలపల్లి,సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 29 న నిర్వహించే ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిఎంసి,జిజిహెచ్ మహబూబాబాద్ సౌజన్యంతో ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులచే మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నరసింహులపేట, దంతాలపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా స్వచ్ఛతా హి-సేవా 2025 స్వచ్ఛోత్సవ్ -పక్షోత్సవాలు





లింగాలఘనపురం సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండల కేంద్రంలో ఘనంగా స్వచ్ఛతా హి - సేవా 2025 స్వచ్ఛోత్సవ్ - పక్షోత్సవాలు భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఎమ్మార్వో రవీందర్ మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ షాకిర్, కార్యలయం సిబ్బంది,గ్రామ ప్రజలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మెడికల్ క్యాంప్ విజయవంతం చేసారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

- 42 శాతం బిసీ రిజర్వేషన్ తో జీవో జారీ,
- కొడకండ్ల జెడ్పిటిసి-జనరల్ (మహిళ),ఎంపీపీ జనరల్
- గ్రామాలలో మోగనున్న 'స్థానిక' నగారా,,
- ఉత్సాహంలో ఆశావహులు,,

కొడకండ్ల సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని జారీ చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ శనివారం జడ్పీ చైర్మన్,జెడ్పిటిసి, ఎంపీపీ,ఎంపీటీసీ, సర్పంచ్, వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు.కొడకండ్ల మండలం జెడ్పిటిసి జనరల్ లేడీ కాగా ఎంపీపీ మాత్రం జనరల్ అయింది.

కొడకండ్ల మండలంలోని ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు ఈ క్రింది విధంగా ఖరారయ్యాయి.

కొడకండ్ల మండల ఎంపిటిసి రిజర్వేషన్లు ఉన్న 21 గ్రామ పంచాయతీల సర్పంచ్లు రిజర్వేషన్

లక్ష్మక్క పల్లి - ఎస్సీ జనరల్ మహిళలు
పెద్దబాయ్ తండా - (యు ఆర్ )జనరల్
రామన్నగూడెం - బిసి మహిళలు
బోడోనికుంట తండా - ఎస్టి మహిళ
మొండ్రాయి - బిసి జనరల్
గిర్ని తండా - (యు ఆర్)మహిళలు
మైదంచేరువు తండా - ఎస్టీ మహిళలు
నీల్లిబండ తాండ - ఎస్టీ జనరల్
.సీఎం తాండా - ఎస్టి జనరల్
రామేశ్వరం - ఎస్టి జనరల్
రామ వరం - బిసి జనరల్
పాకాల - బిసి మహిళలు
కెజి తాండా - ఎస్టీ జనరల్
కొడకండ్ల - యు ఆర్ జనరల్ఆర్ .హక్య తాండా - ఎస్టి మహిళలు
జిబి తాండా - ఎస్టీ జనరల్
నర్సింగా పురం - ఎస్సీ జనరల్
ఏడునూతుల - బిసి జనరల్
.రంగాపురం - బీసీ మహిళా
.రెగులా - ఎస్సీ మహిళలు



రెగులా తండా - ఎస్టి మహిళా రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అన్ని గ్రామాలలో వార్డుల రిజర్వేషన్లను కూడా చేశారు. రిజర్వేషన్ల ఖరారుతో గ్రామాల ఎన్నికల వాతావరణం నెలకొన్నది.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత



కేసముద్రం:సెప్టెంబర్ 27: మహబూబాబాద్ బ్రాంచ్, కేసముద్రం మండలం , అర్పనపల్లి గ్రామానికి చెందిన బోదాసు చింటూ డీ ఓ దస్రూ నాయక్ ద్వారా రూ.32705లతో పాలసీ 2024 నవంబర్ నెలలో తీసుకున్నారు. పాలసీ తీసుకున్న 6 నెలలకు బోదాసు చింటూ రైలు ప్రమాదం లో మరణించా రు.దీంతో నామినీ అయిన మృతుని తల్లి బోదాసు లక్ష్మి కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 10,86,375- రూపాయల చెక్కును, ప్రతి నెల 4500 చొప్పున 14 సంవత్సరాల 6నెలల పెన్షన్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ గంట సంజీవ రెడ్డి, మహబూ బాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, మహబూ బాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ చేతుల మీదుగా శనివారం చెక్కును అందజేశారు.ప్రతి వ్యక్తి తన సంవత్సర ఆదాయానికి 12 రెట్ల బీమా తప్పని సరి ఉండాలని,భీమాతో ప్రతీ కుటుంబానికి ధీమా గా ఆర్థిక భద్రత ఉంటుందని వరంగల్ జోన్ డీజీఎం గంగుల సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వరంగల్ డివిజనల్ మేనేజర్ బడి వినయ్, మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ శరత్ కుమార్, తొర్రూర్ బ్రాంచ్ మేనేజర్ సాయికుమార్, నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ శివాలాల్ గారు, డి ఓ దస్రూ నాయక్, మార్క రమేష్, శాగంటి రాములు, నరేష్, బాలు, సునీత, లావణ్య, సేల్స్ ఆఫీసర్లు దశరోజు వెంకటేశ్వర్లు,రాములు, ఉప్పలయ్య, హేలు, కవిత, సంతోష్, గంధం వెంకటేశ్వర్లు సుమన్, యాకన్న, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, నగేష్,నరేష్, లక్ష్మణ్, సురేష్, గ్రామ మాజీ సర్పంచ్,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువలో పడి ఒకరు మృతి

## - ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి,సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్ర శివారులోని ఎస్సారెస్పీ కాలువలో పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం దంతాలపల్లి గ్రామానికి చెందిన దూరు కృష్ణయ్య (45) అను ఇతనికి పది జతల మేకలు ఉండగా,వాటిని మేపడానికి వెళ్లిన క్రమంలో ఎస్సారెస్పీ కాలువలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడని,మృతుని కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



కేసముద్రం,సెప్టెంబర్ 27: కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు పొన్నాల జ్యోతి, అల్పుగొండ సావిత్రి మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రెండు బతుకమ్మ చీరలు ఇవ్వాలన్నారు. అలాగే నెలకు రూ.2500, భూమిలేని నిరుపేద మహిళలందరికీ 12 వేల రూపాయలు కూలి బందు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తోట యాకమ్మ, నూకల కవిత, జాన్ పాటి జ్యోతి, అల్పుగొండ మేఘన, తోట సునీత, బోడ శిరీష, మేకల లక్ష్మి, మేకల నాగమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాలు మంజూరు

## - హర్షం వ్యక్తం చేసినా గ్రామ ప్రజలు



లింగాలఘనపురం సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామంలో రహదారిపై విద్యుత్ దీపాలు వెలగడం లేదు గ్రామ ప్రజల ఇబ్బందుల దృశ్య నెల్లుట్ల గ్రామ పంచాయతీ కి 45 వీధి దీపాలు మంజూరు చేసిన వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య విధి దీపాలకోసం సహకరించిన స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మరియు జిల్లా నాయకులకు మండల నాయకులకు నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున మరియు గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గుండ్ల శ్రీనివాస్ రెడ్డి,మరియు నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు కొయ్యడ రామలింగం,కొయ్యడ రామచంద్రం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్,మాచర్ల మహేందర్, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ తుపాకుల వెంకటేష్, యువజన నాయకులు ఓరుగంటి రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి పార్టీ మండల కోఆర్డినేటర్ గా తుమ్మల శ్రీనివాస్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ,సెప్టెంబర్ 27: మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి పార్టీ మండల కోఆర్డినేటర్ గా తుమ్మల శ్రీనివాస్ నియమితులైనట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని,అలాగే కార్యకర్తలు,నాయకులు సమిష్టి కృషితో ముందుకు సాగాలని వారు కోరారు.మండల కోఆర్డినేటర్ పదవి నియామకం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు,జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.శ్రీనివాస్ నియామకం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ తొలితరం ఉద్యమ నాయకుడు

## -సూరం సుధాకర్ రెడ్డి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 27.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన తొలితరం ఉద్యమ నాయకుడని,తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం భావి తరాలకు ఆదర్శనీయం.శనివారం బాపూజీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా,తన జీవిత కాలం అంతా ప్రజల సామజిక న్యాయం కోసమే పరితపించారని సుధాకర్ రెడ్డి ప్రశంసించారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కమలాపూర్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలను పద్మశాలి కులస్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద చేనేత సహకార సంఘం ఎదుట లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని గుర్తు చేశారు. కొమురం భీం జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించిన ఆయన 1952 లో శాసనసభ్యులు గా ఎన్నికై తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం 1969 లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని కొనియాడారు. 1996 నుండి మొదలైన మలిదశ ఉద్యమానికి అండగా నిలుస్తూ వచ్చారని అన్నారు. కెసిఆర్ పెట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి సైతం కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం నుండే పురుడు పోసుకుందని తెలిపారు. 96 సంవత్సరాల వయసులో కూడా ప్రత్యేక రాష్ట్రం కోసం ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను అందిపుచ్చుకొని వాటి సాధన కోసం పాటుపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెండు రమేష్, ఆడేపు శ్రీకాంత్, బైరి శివానందం, చేరాల రోహిత్, గాజుల మల్లేశం, చేరాల కిషన్ చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కుటుంబాలలో సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం



### - జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి

బచ్చన్నపేట సెప్టెంబర్ 27మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల నాయకులు మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేసి మాట్లాడుతూ పేద ప్రజల కుటుంబాలలో సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమనిఅన్నారు.. అనారోగ్యంతో బాధపడుతున్న, బండి ఐలయ్య,మేక మేఘన, చింతల కర్ణాకర్, మహమ్మద్ సఫియా, ఖాసీం బి, వేణు వందన, ఇమ్మడి రాజు, రా పెల్లి నరేష్, మహేష్, బత్తిని నవ్య, కర్రె ఉమారాణి, అంబాల రాములు, కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను అందించారు. అందరూ ఆరోగ్యకరమైన ఆహారం తిని అందరు ఆరోగ్యంగా ఉండాలని ఆర్గానిక్స్ వాడకాన్ని పెంచుకోవాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్, దిడిగా రమేష్, పిన్నింటి నారాయణరెడ్డి, పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి, గాలి కృష్ణ, జ్యోతి భాస్కర్, దత్రపు నరేష్, ఇజ్జగిరి రాములు, నిడిగొండ శ్రీనివాస్, వంచ వెంకట్ రెడ్డి, కోడూరు మహాత్మ చారి, సందెల రాము, వేణు వందన, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ చక్రనవావర్ణార్చన





కేసముద్రం,సెప్టెంబర్ 27:శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఈ రోజు ఆర్యవైశ్య భవన్ కేసముద్రంలో లలితా పంచమి సందర్భంగా అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గా అనుగ్రహించారు. ఈ సందర్భంగా నవరాత్రుల్లోనే అత్యంత ముఖ్యమైన శ్రీచక్రనవావర్ణార్చన కార్యక్రమం బ్రహ్మశ్రీ లక్కావజ్జుల విజయ సుబ్రహ్మణ్య సిద్దాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2 నుండి 12 సంవత్సరాల వయసు గల చిన్నారులను ఒక్కొక్కరిగా ఒక్కో ఆవరణ అధిష్ఠాన దేవతగా అలంకరించి పూజించారు.శ్రీ చక్రం లో గల ఆవరణలు,అదిష్టాన దేవతలు గురించి వివరిస్తూ జరిగిన ఈ కార్యక్రమంలో ఆ అమ్మవారే తొమ్మిది రూపాల్లో ఆ పూజా మండపంలో నడియాడి నట్లు గా భావిస్తూ భక్తులు వారిని కొలిచారు. ఉదయం గోపూజ ,చండీ హెూమం ,అమ్మవారి అభిషేకం తర్వాత జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు గడ్డం అభీక్ష , బానోతు మనోజ్ఞ, వెలిశాల నమస్విని , సాయి అనన్య, వేముల లౌక్యశ్రీ , గార్లపాటి ఈషా , సంకటాల తన్వి , మాద వైశాలి, కొల్లూరు అశ్విని తదితరులను అమ్మవారి స్వరూపాలు గా అలంకరించి పూజించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి, మాజీ ఎంపీ





డోర్నకల్ సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ (సూర్య) డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజలతో మానవీయ బంధం కొనసాగిస్తూ,మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు సత్యవతి రాథోడ్, డోర్నకల్ ఆడపడుచు మాజీ పార్లమెంటు సభ్యురాలు భారస జిల్లా అధ్యక్షురాలు మాలోత్.కవిత పలువురి బాధిత కుటుంబాలను పరామర్శించారు ఇటీవల కాలంలో కన్నుమూసిన డోర్నకల్ మాజీ కౌన్సిలర్ పోటు జనార్ధన్ గారి తల్లి పోటు వరమ్మ,ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి చేరుకోని వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు మరియు గండి వీరభద్రం తల్లి గండి వెంకమ్మ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి నివాసానికి వెళ్లి వెంకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి,కుటుంబానికి అండగా ఉండనున్నట్లు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బీఆర్ఎస్ నాయకులు పాండు నాయక్, యశోదర్ జైన్, మన్యు ప్యాట్నీ, రమేష్, గౌస్, కొత్త వీరన్న, ఏడ్ల శ్రీనివాస్ రెడ్డి,బోడ శ్రీను,మహబూబ్ పాషా,ముత్యం వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**- మానుకోట జిల్లాలో అక్టోబర్ 26 న భారీ బహిరంగ సభ**

**- ఆదివాసీ ప్రజాసంఘుల నాయకులు డిమాండ్**




కొత్తగూడ, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో ఆదివాసీల ప్రజా సంఘాల, ఉద్యోగ సంఘాల నాయకులు అత్య అవసర సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని 1976 లో ఎలాంటి చట్ట బద్ధత లేకుండా ఆర్టికల్ 342 సవరణ జరగకుండా చట్ట సభలో అమోదితం లేకుండా ఎటువంటి గెజిట్ నోటిఫికేషన్ లేకుండా రాష్ట అసెంబ్లీలో తీర్మాణం జరగకుండా పార్లమెంట్ లో చట్టం చేయకుండా గవర్నర్,రాష్ట పతి అమోదిత లేకుండా ఏమర్జెన్సీ కాలంలో అక్రమంగా ఓటు బ్యాంకు కోసం దొడ్డి దారిన ఎస్టీ లో చలామణి అవుతూ ఇతర రాష్టాలలో ఓసి,బీసీ,ఎస్సి కులాలలో ఉన్న లంబాడి, సుగాల, బంజారాలు, తెలంగాణ ప్రాంతానికి విచ్చల విడిగా వలసలు వచ్చి స్థానిక ఆదివాసీ గిరిజనుల విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ,సాంస్కృతి సాంప్రదాయ, విలువైన స్థిరత్తులు సారవంతమైన భూములు ఖనిజా సంపాదను ఎస్టీ ల పేరుతో చెలామణి అవుతూ దోచుకుంటున్నారని అన్నారు. ఆదివాసీల ఆశాజ్యోతి గోండ్ వీరుడు కొమరం భీమ్ 85 వ వర్ధంతి కార్యక్రమాలు అక్టోబర్ 07 నుండి 14 వరకు ఉన్నందున అన్ని ఆదివాసీ గూడెం ల ప్రజలు ఆదివాసి గూడెం లలో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే అక్టోబర్ 26న మహబూబాబాద్ జిల్లాలో ఆదివాసీల భారీ బహిరంగ సభ ర్యాలీ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వర్ రావు, రాష్ట నాయకులు ఈసం సుధాకర్, రాష్ట కార్యదర్శి బుర్క యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ద బోయిన లక్ష్మి నారాయణ,ఆదివాసీ సంఘాల నాయకులు వీర స్వామి, సంజీవ్ రావు, రాము, క్రిష్ణ, నగేష్, రాజేష్, వెంకట రత్నం, నర్సింగ రావు, భాస్కర్, నరేష్, సారయ్య, సుధాకర్, లక్ష్మీనర్సు, సందీప్ దొర, సారయ్య, రవి, విజయ్, సునీల్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్లయ్య, నారాయణ,చాట్ల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడి పరామర్శ



గార్ల సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ ( సూర్య ): మండలంలోని పెద్ద కిష్టాపురం పంచాయతీ అంజనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ తేజావత్ రూపాబాయి భర్త చిలక బాబును శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధనియాకుల రామారావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.బాధితుడిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెస్ డెంట్ మండా రాము గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేసిన ఎస్ఐ

కొత్తగూడ, సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్ (సూర్య) వాలీబాల్ కిట్‌లు అందించడం ద్వారా యువత క్రీడల్లో రాణించడమే కాకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ ఇమ్మడి రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని కార్లాయి గ్రామానికి చెందిన యువకులకు శనివారం వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువతకు, యువ క్రీడా కారులకు ప్రోత్సాహం ఇవ్వడానికి తాను ఎల్లవేళలా ముందు ఉంటానని అన్నారు. యువకులు క్రీడల్లో ముందు ఉండాలని, అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, గ్రామ యువకులు ఉన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

**- 42% బీసీ రిజర్వేషన్ తో జీవో జారీ**

**- పాలకుర్తి జెడ్పిటిసి-బీసీ (మహిళ),ఎంపీపీ-బీసీ (మహిళ)**

**- గ్రామాలలో మోగనున్న 'స్థానిక' నగారా**

**- ఉత్సాహంలో ఆశావహులు**



పాలకుర్తి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని జారీ చేస్తూ బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ శనివారం జడ్పీ చైర్మన్,జెడ్పిటిసి, ఎంపీపీ,ఎంపీటీసీ, సర్పంచ్, వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు.పాలకుర్తి మండలం జెడ్పిటిసి బీసీ మహిళ కాగా ఎంపీపీ కూడా బీసీ మహిళ అయింది. పాలకుర్తి మండలంలోని ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు ఈ క్రింది విధంగా ఖరారయ్యాయి. పాలకుర్తి మండల ఎంపిటిసి రిజర్వేషన్లు ఉన్న 36 గ్రామ పంచాయతీల సర్పంచ్లు రిజర్వేషన్ పాలకుర్తి ఎంపీటీసీల రిజర్వేషన్లు

దర్దేపల్లి ఎస్టీ జనరల్, చెన్నూరు ఎస్టి మహిళా, మంచుప్పుల ఎస్టి జనరల్, లక్ష్మీనారాయణ పురం ఎస్సీ మహిళా,బమ్మెర -1 ఎస్సీ జనరల్,వావిలాల ఎస్సీ జనరల్,వల్మిడి బీసీ మహిళ,పాలకుర్తి2 బీసీ మహిళ,ఈరవెన్ను బీసీ జనరల్,ముత్తారం బీసీ జనరల్,తొర్రూరు బీసీ జనరల్,విస్నూర్ బీసీ మహిళా,గూడూరు బిసి జనరల్,పాలకుర్తి 1 జనరల్,మల్లంపల్లి జనరల్,బమ్మెర2 జనరల్ మహిళా,కొండాపురం జనరల్ మహిళ,రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అన్ని గ్రామాలలో వార్డుల రిజర్వేషన్లను కూడా చేశారు. రిజర్వేషన్ల ఖరారుతో గ్రామాల ఎన్నికల వాతావరణం నెలకొన్నది.

# బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**- పెద్దమడూరులో ఏడోద్దులకే సద్దుల బతుకమ్మ ఆడడం ఆనవాయితీ**





దేవరుప్పుల సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ అస్తిత్వానికి చిహ్నం బతుకమ్మ వేడుకలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. దేవరుప్పుల మండలంలోని పెద్దమడూర్ గ్రామంలో ఏడోద్దులకే సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. శనివారం గ్రామ సమీపంలోని ఊర చెరువు కట్ట వద్ద కోలాటాటలతో బతుకమ్మ పాటలతో ఆటలు ఆడుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూర్వం ఆ గ్రామంలో తొమ్మిదో రోజు సదుల బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుండగా గ్రామంలోని ఇండ్లు కాలిపోవడం జరిగిందని దాన్ని అరిష్టంగా భావించి పూర్వికుల నుండి సద్దుల బతుకమ్మ వేడుకలను ఏడవ రోజు నిర్వహించుకోవడం ఆ గ్రామానికి ఆనవాయితీగా వస్తుంది. ఏడోద్దుల బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలు యువతులు చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం మొత్తం పండగ వాతావరణం నెలకొందని పెద్దమడూరు గ్రామ కోడండ్లు అత్తగారింటి వద్ద తల్లిగారి ఇంటి వద్ద రెండు చోట్ల సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం, ఆడపడుచు తో కలిసి బతుకమ్మ ఆడడం ఇదో అరుదైన అవకాశమని ఎమ్మెల్యే సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు అనుబంధ సంఘాల నాయకులు మండల ముఖ్య నాయకులు గ్రామ నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గ్రామస్తులు మహిళలు యువతులు చిన్నారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు



ఏటూర్ నాగారం సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ ఏటూర్ నాగారం ఎంపీపీ, ఎస్సీ జనరల్ .జడ్పీటీసీ ఎస్టీ జనరల్. గ్రామపంచాయతీ బీసీ జనరల్. ఖరారు చేసిన రిజర్వేషన్ స్థానాలు ప్రకటించి, ఇందులో మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా తీయడం జరిగింది.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. ఏటూర్ నాగారం ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన ములుగు డిపిఓ దేవరాజ్. ఎంపీ ఓ కుమార్. ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో వార్డు సభ్యులు స్థానాలకు డ్రా తీశారు. రిజర్వేషన్ల ప్రకటన, మహిళా రిజర్వేషన్ స్థానాలకు డ్రా ప్రక్రియ మొత్తంను వీడియోగ్రఫీ చేశారు. ఎంపీటీసీ లు. చిన్న బోయినపల్లి ఎస్టీ మహిళ. ఏటూర్ నాగారం 01ఎస్సీ మహిళా. ఏటూర్ నాగారం 2. బీసీ జనరల్. ఏటూరు నాగారం 3 బీసీ మహిళ. ఏటూర్ నాగారం 4 ఎస్టీ జనరల్. కొండాయి ఎస్సీ జనరల్. శంకరాజు పల్లి. బీసీ మహిళ. రామన్నగూడెం బీసీ జనరల్. చల్పాక జనరల్. ఏటూరునాగారం గ్రామ పంచాయతీ ల రిజర్వేషన్ వివరాలు : అల్లంవారిగణపురం ఎస్టి మహిళా చల్పాక ఎస్టి జనరల్. కొండాయి ఎస్టి మహిళా .షాపెల్లి ఎస్టి జనరల్. చిన్నబోయినపెల్లి ఎస్టి జనరల్. శివాపురం ఎస్టి మహిళా .ముల్లకట్ట ఎస్టి జనరల్. కోయగూడ ఎల్లాపూర్ ఎస్టి జనరల్ రామన్నగూడెం బిసి మహిళా రోహీర్ ఎస్సీ జనరల్ .శంకరాజుపల్లి ఓసీ జనరల్ . ఏటూరునాగారం బీసీ జనరల్. రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగింది. వార్డుల వారీగా వార్డు సభ్యుల రిజర్వేషన్లు సైతం ఖరారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు. చిటమట రఘు. గంపల శివకుమార్. వావిలాల నరసింహారావు. వావిలాల చిన్న ఎల్లయ్య. ముక్కెర లాలయ్య. గండపల్లి సత్యం. కాజా పాషా. భోజరావు. చంద్రబాబు. మధు. ఎండి దావూద్. ఖలీల్ ఖాన్. గౌస్. పాల్గొన్నారు.

## శ్రీ దుర్గావాహిని ఆధ్వర్యంలో దుర్గ పూజ



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27:-జనగామాలోని విజయదుర్గ దేవాలయం లో దుర్గావాహిని,మాతృశక్తి ఆధ్వర్యంలో దుర్గాష్టమి మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమంలో దుర్గవాహినిలు, మాతృశక్తిలు పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఆయుధ పూజ, దుర్గామాత భజన, మహా నక్షత్ర హారతి నిర్వహించగా... ఈ దుర్గా పూజ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా దుర్గావాహిని సంయోజిక మాట్లాడుతూ దుర్గాష్టమి విశిష్టత గురించి తెలియజేస్తూ.. మన హిందూ సనాతన ధర్మాన్ని ఎలా కాపాడుకోవాలో వివరిస్తూ స్త్రీ అంటే అబల కాదు సబల అని యువతులకి ఏదైనా ఆపద వస్తే భయపడకుండా మహాకాళి లా ధైర్యంగా ఎదుర్కోవాలని, లవ్ జిహాద్ ప్రలోభాలకు లొంగకుండా మతమార్పిడీలకు పాల్పడకుండా ఉండాలని, మహిళలకి ఆపద వచ్చినప్పుడు తనలో ఉన్న దుర్గని మేల్కోల్పాలని సూచన ఇచ్చారు. ఈ ఉత్సవంలో జనగాం,ములుగు జిల్లా మాతృశక్తి సంయోజిక బొల్లు మణి , జనగాం జిల్లా దుర్గావాహిని సంయోజిక బొల్లు ఝాన్సీ రాణి,జనగామ పట్టణ బీజేపీ మహిళా కార్యకర్త నీరజ, పిట్టల శృతి, యక్ష, సాయి వైష్ణవి, భవానీలు,జనగాం జిల్లా బీజేపీ పట్టణ అధ్యక్షుడు, శ్రీ విజయదుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ పిట్టల సత్యం, వంకుడోత్ అనిత రాజలింగ ఆరాధ్య శ్రీకాంత్ ఉదయ్ తమ్ముడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దుర్గా మాత సన్నిధిలో అన్న ప్రసాదం



గార్ల సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ ( సూర్య ) దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం గార్లమండలం లోని పూమ్య తాండ గ్రామంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారి మండపం వద్ద స్వాములకు గ్రామ ప్రజలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు హత్తిరాం నాయక్ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు గ్రామ ప్రజలు వెంకన్న పళ్ళ నర్సయ్య తోడేటి శ్రీనివాస్ గౌడ్ షబ్బీర్ ఖాన్ యాకుబ్ పాషా అఫ్జల్ బేగ్ వెంకన్న శీను రాములు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ,జెడ్పిటిసి సర్పంచుల వార్డ్ సభ్యుల రిజర్వేషన్లు ఖరారు

### - ఎంపీడీవో రాధిక, తహసిల్దార్ రమేష్ బాబు





నర్సింహులపేట సెప్టెంబరు 27 సూర్య మేజర్ న్యూస్. ఎంపీటీసీ, జెడ్పీటీసీ,సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు ఎంపీడీవో రాధిక, తహసిల్దార్ రమేష్ బాబు. శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు, 10 ఎంపీటీసీ స్థానాలకు, ఒక జడ్పిటిసి స్థానానికి రిజర్వేషన్లు ఖరారు చేశారు. పది ఎంపిటిసి స్థానాలలో 1, బొజ్జన్నపేట ఎస్టి మహిళ.2, జయపురం ఎస్టీ జనరల్, 3 కొమ్ములవంచ బీసీ మహిళ. 4, ముంగిమడుగు ఓసి మహిళ. 5, నర్సింహులపేట ఎస్సీ జనరల్. 6, నర్సింహులపేట2 ఎస్టీ జనరల్. 7, రామన్నగూడెం ఎస్టీ మహిళ. 8, పెదనాగారం బీసీ జనరల్.9, పడమటి గూడెం బీసీ జనరల్.10, వంతడపల జనరల్. ఎంపీపీ ఎస్టీ జనరల్ కాగా జడ్పిటిసి స్థానానికి ఎస్టీ జనరల్ రిజర్వేషన్లు ఖరారు చేశారు. మరియు 23 గ్రామ పంచాయతీల గాను 1, బొజ్జన్నపేట బీసీ జనరల్. 2, ముంగిమడుగు జనరల్.3, రామన్నగూడెం ఎస్సీ మహిళా.4, జయపురం బీసీ మహిళ. 5, కౌసల్యదేవుపల్లి బిసి మహిళ.6, పెదనాగారం ఎస్సీ జనరల్.7, వంతడపల ఎస్టి మహిళ. 8, పెదనాగారం స్టేజ్ ఎస్టీ జనరల్.9, నర్సింహులపేట ఎస్సీ జనరల్.10, నరసింహాపురం బంజర ఎస్టీ జనరల్. 11, పడమటి గూడెం బీసీ జనరల్. 12, కొమ్ములవంచ బిసి మహిళ. 13, అజ్మీర తండా బీసీ జనరల్. 14, బక్క తండ ఎస్టీ జనరల్.15, బాస్ తండ ఎస్టీ మహిళ.16, గోల్ బోడుకా తండా ఎస్టీ జనరల్.17, గోపతండ జనరల్.18, గ్రామ తండా ఎస్టీ జనరల్.19, జగ్గు తండా జనరల్ మహిళ.20, లోక్య తండా ఎస్టీ మహిళ. 21, పకీర తండ ఎస్టీ మహిళ.22, రూప్ల తండా ఎస్టీ జనరల్.23, వస్త్రం తండా ఎస్టీ మహిళగా రిజర్వేషన్లు ఖరారు చేశారు మరియు మండలంలోని వివిధ గ్రామాలలో వార్డ్ నెంబర్ ల సంఖ్య 194 కాగా బిసి జనరల్ 19, బీసీ మహిళ 23. ఎస్సీ జనరల్12, ఎస్సీ మహిళా 8. ఎస్టి జనరల్44, ఎస్టి మహిళ 45. జనరల్22,జనరల్ మహిళ21. రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

### - పండుగ సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### - ఐసిడిఎస్ సూపర్వైజర్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27):- జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామంలో వడ్లకొండ షామీర్పేట్ సెక్టర్ల ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ల స్వయంగా పూలను సేకరించి బతుకమ్మను పేర్చి పండగ సాంప్రదాయాలను గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా వైసీడీఎస్ సూపర్వైజర్ వసంత పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది మన తెలుగు ప్రజల్లో ఒక గొప్ప వెలుగులు నింపే పండగా సబ్బండ వర్గాల ప్రజలు ఐక్యంగా జరుపుకునే పండగ బతుకమ్మ అని కొనియాడారు పండుగ సాంప్రదాయాలను భవిష్యత్ తరాలు గౌరవించాలంటే ఎప్పుడు మహిళలు జరుపుకుంటూ ఐక్యతను చాటాలన్నారు ఆటపాటలతో కళా ప్రదర్శన నుత్యాలను అంగన్వాడీ టీచర్లు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దడిగే పద్మ, యాకాలక్ష్మి, శారద, రాజేశ్వరి,లక్ష్మి, ఎల్లమ్మ, యాదలక్ష్మి, అనంతలక్ష్మి తదితర అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు,

## మెడికల్ సీట్లు సాధించిన ముగ్గురు విద్యార్థులు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27):- జనగామ పట్టణానికి చెందిన మల్లిగారి రాజు చంద్రకళ దంపతుల కుమార్తె సాహిత,ఇలిటమ్ రవి సుమలత దంపతుల కుమారుడు సుశాంత్,గార్లను ఏంబిబిఎస్ సీట్లు సంపాదించిన సందర్భంగా జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది..మరియు కన్నరపు రజిత నర్సయ్య దంపతుల కుమార్తె రిషిక అందుబాటులో లేని సందర్భంగా ఫోన్లో మాట్లాడి శు భాకాంక్షలు తెలియజేస్తూ,ఈ సందర్భంగా దుసరి ధనలక్ష్మీ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలను కష్టపడి చదివించి మంచి మార్గంలో తీర్చిదిద్దిన తల్లితండ్రులకు అభినందనలు తెలియజేస్తూ మిగతా యువత వీరిని ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాల్లో రాణించాలని కోరుకుంటూ మీ జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దుసరి ధనలక్ష్మీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి లోక్ కళ్యాణ్ మేళ



జనగామ టౌన్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో జనగామ మున్సిపాలిటీ పరిధిలో ప్రధానమంత్రి లోక్ కళ్యాణ్ మేళ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈరోజు పట్టణ ఆహార పదార్థాలను విక్రయించే వీధివిక్రయదారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ శ్రీ మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వీధివిక్రయదారులకు ఆహార భద్రత, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, మరియు వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించే బాధ్యత గురించి వివరిస్తూ విలువైన సూచనలు అందించారు. ఆయన మాట్లాడుతూ, వీధివిక్రయదారులు పట్టణంలో పెద్ద ఎత్తున ప్రజలకు ఆహార పదార్థాలను అందిస్తున్నందున, వారి వ్యాపారంలో ఆహార భద్రతా ప్రమాణాలను పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మెప్మా పి.డి హర్షవర్ధన్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పై నిర్వహించిన ఈ శిక్షణలో, ఆహార పదార్థాల తయారీ, నిల్వ, రవాణా మరియు



విక్రయ ప్రక్రియలలో పాటించవలసిన నిబంధనలు గురించి అవగాహన కల్పించారు. ట్రైనర్ శైలజ ఆహార పదార్థాల తయారీ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు శుచి ప్రత్యేకంగా శుభ్రత, హైజీన్ పాటించడం, అనారోగ్యకరమైన పదార్థాలను ఉపయోగించకుండా జాగ్రత్తలు తీసుకోవడం, మరియు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంపై మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, పట్టణ కో ఆర్డినేటర్ వాణిశ్రీ, కమ్యూని ఆర్గనైజర్లు తిరుమల, షాహిన్, డేటా ఆపరేటర్ రేణుక మరియు పట్టణంలోని ఆహార పదార్థాలను విక్రయించే అనేక మంది వీధివిక్రయదారులు, పాల్గొన్నారు.

## జనగామ సిఐని సన్మానించిన టీజేయు



జనగామ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య జనగామ కు నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డిని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా జనగామలో శాంతి భద్రతల దృష్ట పత్రిక మిత్రులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, కోశాధికారి నవీన్ చారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## డిసిపి ఆఫీస్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



జనగామ టౌన్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణంలో డిసిపి కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు నిర్వహించిన రాజమహేంద్ర నాయక్ ఈ వేడుకలో మహిళా అధికారులు బతుకమ్మను. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, కూర్చి గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ బతుకమ్మ ఆడుతూ పాటలు పాడుతూ ఆడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐ సత్యనారాయణ రెడ్డి ఎస్సై రాజేష్ మహిళా కానిస్టేబుల్ లో ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి చాటుకున్నారు.

## 20 క్వింటాళ్ల నల్లబెల్లం 30 కేజీల పటిక ధ్వంసం





దేవరుప్పుల సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరాజుపల్లి టోల్ ప్లాజా వద్ద గత ఆరు నెలల క్రితం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నాటుసారా తయారీకి సంబంధించిన 20 క్వింటాళ్ల నల్లబెల్లం, 30 కిలోల పటికను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్సైజ్ శాఖ వారి ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆ పటిక నల్లబెల్లం భద్రపరిచి శనివారం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో అట్టి నల్లబెల్లం పటికను దేవరుప్పుల వాగులో పారబోయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి ఎస్సై స్వప్న దేవరుప్పుల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్27,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ఎదురుగా వాసవి వనిత క్లబ్ కార్యవర్గ సభ్యురాలు తాటిపల్లి లావణ్య గృహ సమీపాన వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గన్ను కళావతి, ప్రధాన కార్యదర్శి పోకల స్వర్ణ మంజుల, కోశాధికారి గన్ను జయలలిత అలాగే కార్యవర్గ సభ్యురాల్లు పాల్గొని శనివారం బతుకమ్మ సంబరాలు ఆట పాటలతో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన లావణ్యను క్లబ్ బాద్యులు శాలువాతో సన్మానం చేశారు.

